# నిర్ణయం

= రచయిత్రి : శ్రీమతి జి. విజయలక్ష్మి =

"చెల్లెలకు పెళ్ళివారు వస్తున్నారట. ఆ సమయానికి నీవుకూడ ఇచ్చటకు వస్తే బాగుంటుంది. వీలయితే వారితో కలసి బయలుదేరి రా!' అని నాన్న ఉత్తరం వ్రాశారు. శ్రీవారిని ప్రస్తావిస్తే 'నాకు ఆఫీసులో బోలెడు చాకిరి వుంది. నీకు వెళ్ళాలనివుంటే నా కభ్యంతరం లేదు' అన్నారు. చేసేది లేక ఒక్కతెను బయల్దేరి గుంటూరు వచ్చాను. నేను వచ్చిన మరుదినమే రాజమండ్రినుంచి పెళ్ళివారువచ్చారు. పెళ్ళికొడుకు చూడటానికి అందంగానే వున్నాడు. రాజమండ్రి కాలేజీలో లెక్చరరుగ పని చేస్తున్నాడట!

యధావిధిగా లాంఛనాలన్నీ పూర్తయ్యాయి. పిల్లనుచూచి నచ్చిందన్నారు. చివరకు పెళ్ళికొడుకు తల్లి విజయను ఒక పాట పాడమని అడిగింది. చెల్లెలు విజయ కంఠం చాలా శ్రావ్యంగావుంటుంది. త్యాగరాజ కృతి ఒకటి చక్కగా ఆలాపించింది. బాగుందని మెచ్చుకొన్నారు!

మామూలు తతంగమంతా పూర్తయ్యాక పెళ్ళికొడుకు తండ్రి 'పిల్ల మాకు అన్ని విషయాలలోను నచ్చింది. మా అబ్బాయికి యింతకుముందు రెండుమూడు సంబంధాలు వచ్చాయి. ఇరవై వేలవరకు కట్నం ఇస్తామన్నారు ... అంటూ ఆఖరిఅస్త్రం తీసి ప్రయోగించాడాయన. నాన్నగారు నీరయిపోయారు. ఎందుకంటే అంత కట్నం అడుగుతారని వూహించలేకపోయారు. కొంతసేపటికి తేరుకొని 'బావగారూ! చూడండి! మనకు కట్నము ఒక్కటే ప్రధానం కాదు! సాంప్రదాయాలు గూడ చూసుకోవాలి. ఇప్పటికే ఒక ఆడపిల్లకి పెళ్ళి చేశాను. ఇంకా ఒక కుర్రాడు చదువుకోవలసినవాడున్నాడు. కనుక పొలమమ్మి పదివేల వరకు తేగలను. ఆ డబ్బుయిచ్చి లాంఛనాలతో వివాహం చేస్తాను. అంతకంటే స్తోమత లేదు' అన్నారు నాన్న. ఆ మాట అంటూనే నాన్న కంఠం వణికింది. 'ఆడపిల్లల్ని కన్న తండ్రికంఠంలో అణకువ అలా వుంటుందేమో' అనిపించింది. పెళ్ళికొడుకు తండ్రి అదోలాగా ముఖంపెట్టి 'సరే, వెళ్ళి మా అభిప్రాయం వ్రాస్తాములెండి' అన్నారు. వచ్చిన పెళ్ళివారు వెళ్ళిపోయారు, నాన్నగుండెల్లో పెద్ద బండను దిగవిడచి!

\+ + ×

రెండు రోజులలో వారివద్ద నుండి ఉత్తరం వచ్చింది. 'పదహారు వేలుకు ఒక కాని తక్కువైతే చేసుకోమని, అందుకు యిష్టపడితే లేఖ వ్రాయమని' వ్రాశారు. నాన్న ఆ దినమంతా పరధ్యాన్నంగా వున్నారు. ఆయన స్థితిచూస్తే నాకు అమితమైన జాలి కలిగింది.

నాన్న అంతర్యం నాకు తెలుసు. ఆయన మమ్మల్ని చిన్నతనంనుండి చాల గారాబంగా పెంచారు. మాకు పెద్దసంబంధాలు చేయాలని తలంపుతో పదిహేనువేలు కట్నమిచ్చి నన్ను అప్పటికే ఇంజనీరింగు ప్యాసయి, ఉద్యోగం చేస్తున్న శేఖరానికిచ్చి వివాహం చేశారు. చెల్లెలు విజయకుకూడ మంచి సంబంధం, ధన

వంతుల హోదాలోనిది, చూసి చేయాలని ఆయన సంకల్పం!

రాత్రి నేను, విజయ గదిలో పడుకొన్ని మ్యాగజైను తిరగవేస్తున్నాము. వంటింట్లో భోజనం చేస్తున్న నాన్నతో అమ్మ అంటోంది 'ఏమండీ! సంబంధం విషయం యేం నిశ్చయించారు?' కొంతసేపు సమాధానం లేదు. ఆత్రముగా అటువైపే చెవులు వుంచి వేచియున్నాము.

'ఏముంది! ఉన్న నాలుగు యెకరాలు అమ్మటానికే నిశ్చయించాను. మన బాధలు మనకు యెప్పుడూ వుంటాయి. నా జీతముతో రాముని చదివించవచ్చు. పెద్దపిల్లలాగ యిది కూడ సుఖపడాలి!' అంటున్నారు. ఆ కంఠంలో విజయ సుఖపడాలనే వాంఛ, భవిష్యత్తు మీద అపనమ్మకముతో కూడిన భయం మిళితమైన బాధ స్పష్టంగా తొంగిచూస్తూన్నాయి.

'పిల్ల అభిప్రాయం కనుక్కోరుటండీ?' అమ్మ అంటోంది.

'పిచ్చిదానా! మనకు నచ్చితే విజయకు మాత్రం నచ్చదూ!' అన్నారు. తరువాత బాధతో కూడిన దీర్ఘమైన నిట్టూర్పు, కంచములో చేయికడుగుకొన్న ధ్వని విన్పించాయి. విజయ తన చేతిలోని పుస్తకం టేబిలుమీదకి విసిరేసి దిండులో తలదూర్చింది. నేను చదువుతున్నానన్న మాటేగాని ఏమీ అర్థం గావటంలేదు. 'పెద్దపిల్లలాగా యిదికూడ సుఖపడాలి!' అన్న నాన్నమాటలే చెవుల్లో వలయాలు చుట్టి తిరుగుతున్నాయి.

'నేనేమి సుఖపడుతున్నాను?'...నిర్వేదముతో కూడిన చిరునవ్వు నా పెదాలపై క్షణంసేపు పొర్లాడింది! ఆలోచిస్తూ పడుకొన్నా!

'అక్కా! నాన్న మాటలు విన్నావా? ఆస్తినంతటినీ అమ్మి నా బరువు తీర్చుకోందామనుకొంటున్నారు, కాని నాకు యిష్టం లేదు. ఉన్న ఆస్తిని కాస్తా నాకోరకే ఖర్చు చేస్తే యిక మిగిలేది ఆయన జీతమేకదా! రాముం చదువు, సంసారం ఇవన్నీ దానితో యెలా సాగుతాయి? ఈ సంబంధం పదహారువేలు పోసి చేసుకోకపోతే యేం?' అంది బాధగా.

'విజయా! నీ వుద్దేశం నా కర్థం కావటం లేదు! ఈ కాలంలో కట్నం తీసుకోకుండా యెవరు చేసుకొంటారు? మాటల్లోను, ఉపన్యాసాల్లోనూ, నవలల్లోనూ నూతనత్వం వచ్చింది గాని 'సంఘవ్యవస్థ' మారలేదు. ఈ సమస్య యీనాటితో తీరేది కాదు.'

అది కాదక్కా! మొన్న మామయ్య ఒక సంబంధం తీసుకొచ్చారు, ఆయన యేదో ఆఫీసులో క్లర్కుగా పని చేస్తున్నారట. బి.కాం. ప్యాసయ్యారట. కట్నం యేమీ అక్కరలేదట. 'పిల్ల తెలివైనది' అయితే చాలు అన్నారట. కాని ఆయనకు ఆస్తి యేమీ లేదు. అందువలన మామయ్య మాటలకు నాన్న ఒప్పుకోలేదు. నన్ను యేదో ధనిక కుటుంబములో ఇచ్చి వివాహం చేయాలనుకొంటున్నారు, కాని మామయ్య చెప్పిన సంబంధం ఒప్పుకొంటేనే బాగుండేది. ఇప్పటికయినా మించిపోయింది లేదు. ఇష్టమైతే నెల రోజులలోగా వుత్తరము వ్రాయమని చెప్పి మామయ్య వెళ్ళిపోయేడు.

నేను కొంచెముసేపు మాట్లాడలేకపోయాను. తరువాత అన్నాను- 'విజయా! నీకూ వయసు వచ్చింది. తెలివితేటలున్నాయి, భవిష్యత్తు గురించి జాగ్రత్తగ ఆలోచించుకో! నీ ఆశయాలు మంచివే కాని ఆచరణలోని కష్టనష్టాల తాకిడికి ఓర్చుకోగలగాలి.

నీవు చెప్పినట్లు ధనికుల సంబంధం చేసికోగానే సుఖం వస్తుందనుకోవటం అవివేకం. సుఖంతోపాటు ధనంకూడ వుంటే పూవుకు పరిమళము అబ్బినట్లవుతుంది, అంతే! నన్ను గురించి మీరు గొప్పగా వూహించుకొంటున్నారుకదూ! నాజీవితం కార్లపై షికార్లతో కులాసాగా గడుస్తుందని మీరానందిస్తున్నారు. కాని నాలోని అసహాయత,

## పారిపోయిన కాటకాలు
## పాతకాలపు జ్ఞాపకాలు...

ప్రగతిశీల దృక్పథాల ఫలస్వరూపం ప్రణాళికా విధానం. ప్రణాళికా విధానం అప్పుడే మన దేశంలో పదహారు సంవత్సరాల దారుణ్యాన్ని, పసిమి లావణ్యాన్ని సంతరించుకొన్నది. పదహారు సంవత్సరాల ప్రాయం పట్టపగ్గాలు ఉండని పరువానికి ప్రారంభం వంటిది. సామాన్యుని సర్వతోముఖ సౌభాగ్యానికి ప్రణాళికా విధానం పాలపుంతల్ని వేస్తుందని సర్వత్రా గుర్తించబడింది.

సామాన్యుని పరిస్థితి మనదేశంలో సత్వరంగా చక్కబడవలసి వుంది. అందుకే మన ప్రణాళికల్లో వ్యవసాయానికి, నీటి పారుదల పథకాలకు అంత ప్రాధాన్యం. భూసంపద గరిష్ట వినియోగం చాలవరకు నీటి పారుదల వనరుల కేంద్రీకృత అభివృద్ధిమీద ఆధారపడి వుంది.

ప్రథమ, ద్వితీయ, తృతీయ పంచవర్ష ప్రణాళికల కాలంలో 9.53 లక్షల ఎకరాలకు నీటి పారుదల వసతి కల్పించబడింది. నాలుగవ పంచవర్ష ప్రణాళిక కాలంలో, నాగార్జునసాగర్ ప్రాజెక్టుతో సహా అన్ని భారీ, మధ్యతరగతి నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద అదనంగా 25.13 లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించబడుతుందని భావించబడుతున్నది.

తృతీయ ప్రణాళిక ఆరంభంలో మన రాష్ట్రంలో ఉత్పత్తి అయిన ఆహార ధాన్యాలు 63.19 లక్షల టన్నులు. తృతీయ ప్రణాళిక కాలంలోనే అదనముగ మరో 26.67 లక్షల టన్నుల ఆహార ధాన్యాల్ని ఉత్పత్తి చేయడానికి అవకాశం కల్పించబడింది. నాలుగవ ప్రణాళిక కాలంలో అదనంగా 40.48 లక్షల టన్నుల ఆహారధాన్యాలను ఉత్పత్తి చేయాలన్నది మన లక్ష్యం. ఈ లక్ష్యాన్ని సాధించగలిగితే, తృతీయ ప్రణాళిక చివరిన ఉత్పత్తిచేసిన ఆహార ధాన్యాలకంటె 44.6 శాతం ఎక్కువ ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసినట్టవుతుంది.

బృహత్తరమయిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో మొదటిదశ పూర్తి అయింది. శాలి కేదారాలలో విశాలమయిన ప్రాంతాలు సశ్యశోభితం కావడానికి వీలుగా నాగార్జునసాగర్ నుండి మన పొలాలకు సంతతధారగా చల్లని సలిలాలు ప్రవహించనున్నాయి.

రక్కసివంటి ఆకలికి వ్యతిరేకంగా, ఎదలో చీకటివలె కరడుగట్టిన పేదరికానికి వ్యతిరేకంగ మనం జరుపుతున్న సాహసోపేతమైన సమరంలో నీటిపారుదల ప్రాజెక్టులు మనపాలిట విజయమూలమైన గాండీవాలు. అవే మన అజేయమయిన అస్త్రశస్త్రాలు.

మన ప్రాజెక్టులన్నీ ఫలస్వరూపం ధరిస్తే, మన పథకాలన్నీ చల్లనిచూపులు ప్రసరిస్తే, కరువులు, కాటకాలు గతకాలపు జ్ఞాపకాలుగ మిగిలిపోతాయి, కథలుగ కరిగిపోతాయి.

టి. రామచంద్రరావు,
డైరెక్టర్, సమాచార పౌర సంబంధ శాఖ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

బాధ యెవరికి తెలుసు? 'డన్‌లప్' పరుపుల మీది నిద్రలోనూ, 'నియాన్ లైట్ల' కాంతిలో అనుభవించే పార్టీలలోనూ సుఖం వుందనుకోవటం భ్రమ మాత్రమే, లోకంకోసం తెచ్చుకొన్న పై మెరుగులు మాత్రమే అవన్నీ! నా బాధలు, అసంతృప్తి నాన్నకు చెప్పి ఆయన మనస్సుకూడ కష్టపెట్టడము యిష్టములేక నాలోనే దాచుకొంటున్నాను.

నేటి సమాజ పరిస్థితులలో వివాహం జూదమేమో ననిపిస్తోంది. అదృష్టాల నూహించుకొని కర్తవ్యాన్ని గాలికి వదలివేయలేము కదా. అందులోనూ నెగ్గుతామని అనుకోవటం సహజం! యెవరి జీవితమూ వడ్డించిన విస్తరి మాత్రం కాదు.

నేను వివాహమయ్యాక బాధపడని రోజు ఒకటికూడ లేదంటే అతిశయోక్తి లేదు! నీవు యివన్నీ విని ఆశ్చర్యపడవచ్చు. కాని ఇదంతా కటిక నిజం! మీ బావకు యీ రాష్ట్రంలో వుద్యోగమైతే యీ విషయాలన్ని మీకుకూడ తెలిసేవి. కాని అందుకు కూడ అవకాశం లేకపోయింది. ఆయనకు అనుదినం క్యాంపులే! వూళ్లో వుంటే క్లబ్బులు, పార్టీలు! వీటితో సరిపోతుంది! వివాహమయ్యాక ఆయన నేనూ, కలసి భోజనంచేసిన దినాలు తక్కువే! యెదుట మనిషినుండి కోరుకొనే ఆప్యాయత, ఆదరణ ఆయననుండి లభించవు.

జీవితం యాంత్రికంగా తయారయిపోయింది. ఆశయాలు, అనుభూతులు పూర్తిగా చచ్చిపోయాయి! మా మధ్య నుండవలసిన అన్యోన్యత డబ్బు మధ్యపడి నలిగిపోయిందేమోననిపిస్తుంది. యీ బాధలన్ని యెవరితో చెప్పుకోను?' మాటలాపి విజయ వంక చూశాను. ఆమె కంటినుండి నీళ్ళు కారుతున్నాయి. 'బావ పెద్ద ఆఫీసరు! కారులు, బంగళాలు వున్నాయి! ఆయనతో నీవు సుఖపడుతున్నావని యనుకొంటున్నాను! యీ గొడవలన్నీ మాకెలా తెలుస్తాయి!' అంది కళ్ళొత్తుకొంటూ! ఆ రాత్రి భారంగా గడచిపోయింది!

మరుసటిదినము ఆదివారం! నాన్న వుదయాన్నే విజయను పిలచి 'అమ్మా! యీదినం రాజమండ్రి వెళ్ళి ముహూర్తం పెట్టించుకొని వద్దామనుకొంటున్నాను. నీ అభిప్రాయమేమిటి?' అన్నారు.

విజయ తల వంచుకొని 'నాన్నా! మరోలా భావించకండి. మీ మాటకు నేను యెన్నడూ యెదురు చెప్పలేను. కాని...యీ సంబంధం నాకిష్టంలేదు!' నాన్న ముఖంలో ఆశ్చర్యం ద్యోతకమైంది. నేను రాత్రి చెప్పిన విషయాలు విజయపై ఇంతలో పనిచేస్తాయని అచుకోలేదు ఆ విషయమాధారంగా, ఇంత త్వరితంగా నిర్ణయం తీసికొంటుందని వూహించలేకపోయాను. ఆశ్చర్యమే మిగిలింది!

'ఏమి విజయా! కుర్రాడు నచ్చలేదా?' అన్నారు నాన్న.

'అదికాదు నాన్నా! ఆస్తి అంతా నాకోసం ఖర్చుపెట్టే రామం చదువు సంగతేమిటి? మిమ్మల్ని యేమీలేనిస్థితిలో వదలి నేను సుఖపడటం యిష్టంలేదు' అంది.

విజయ సంగతి నాన్నకు తెలుసు! ఆమె బాగా ఆలోచించి మరీ యే నిర్ణయమైనా తీసికొంటుంది. నాన్న యిక మాట్లాడలేకపోయారు. తరువాత నెలరోజుల్లో మామయ తీసుకొచ్చిన క్లర్కు మోహన్‌తో వివాహం జరిగిపోయింది. నేను విజయతో చెప్పిన మాటలవల్ల ఆమె జీవితంలో వచ్చిన మార్పుకు నాకు ఆనందమే కలిగింది.